Visit us @ http://epaper.suryaa.com

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం, 22 జూలై 2024, పేజీలు : 04

విలేకరులు కావలెను.

17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.

సంప్రదించండి....
72070 10600
98491 10524
www.suryaakmmnzb@gmail.com

# ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే..

## కాంగ్రెస్ మంత్రివర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్రావు కు మంత్రిగా అవకాశం కల్పించాలి.



గూడు కోల్పోయిన పేదవారికి నేను వున్న అని అంటున్న ఎమ్మెల్యే



ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి అద్దాలు అందిస్తున్న దృశ్యం.



నిరంతర ఉచిత అన్నదాన కార్యక్రమం చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్



మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి నెల జీతం నాలుగు లక్షల అందిస్తున్న దృశ్యం.

### జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత.

ఎల్లారెడ్డి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి వర్గ విస్తరణలో కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి గెలుపొందిన మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఆయన సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలిచిన మదన్మోహన్ రావుకు పలు దేశాల్లో ఐటీ కంపెనీలు ఉన్నాయని, అతనికి ఐటీ రంగంలో 25 సంవత్సరాల అనుభవం ఉందని, ఐటి రంగంలో అతని ప్రావీణ్యతను చూసి టిపిసిసి, ఐ టి సెల్ చైర్మన్ గా నియమించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఒక పథకం ప్రకారం, ఐటి రంగాన్ని సద్వినియోగం చేసుకుంటూ 86 వేల 256 ఓట్లు సాధించి సమీప బారాస అభ్యర్థి సురేందర్ పై 24వేల 321 ఓట్లతో విజయం సాధించారు నేడో, రేపొ మంత్రిగా అవుతారని చింతల శంకర్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలో మంత్రి పదవి మదన్ మోహన్ రావుకు దక్కాలని, పార్లమెంటు ఎలక్షన్లో జహీరాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను గెలిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కొరకు ఇంతగా కష్టపడ్డా మదన్మోహన్ రావు కు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు మంత్రిగా నియమించాలని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ కార్య కర్తలు, అధిష్టానాన్ని కోరుతున్నారని తెలిపారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు ఎల్లారెడ్డి అభివృద్ధిని మరిచిపోయారు. పాత తాలూకా అయిన ఎల్లారెడ్డి నియోజకవర్గం 1962 లో ఎస్సీ నియోజకవర్గం గా ఏర్పడిన నాటి నుండి ఎమ్మెల్యేలుగా ఎంతోమంది ఎన్నికయ్యారు మొదటి ఎమ్మెల్యే టిఎన్ సదాలక్ష్మి1967 జెట్టి ఈశ్వరి బాయి, 1972 మళ్లీ జెట్టి ఈశ్వరీబాయి 1978 జనరల్ నియోజకవర్గంగా మారింది. 1983 నుండి టీ బాలా గౌడ్, అనంతరం 1989, 1994 , 1999 నేరెళ్ల ఆంజనేయులు 2004, 2009, (2010 జనార్దన్ గౌడ్ 8 నెలలు 2014, రవీందర్ రెడ్డి ఏనుగు 2018, జాజాల సురేందర్ 2023 , కే మదన్ మోహన్ రావు (కాంగ్రెస్)... 14 పర్యాయాలు ఎన్నికలు జరిగిన ఒకే ఒక్కసారి నేరెళ్ల ఆంజనేయులకు 9 నెలలు మంత్రి పదవి లభించింది. ఎప్పుడో అభివృద్ధి కావాల్సింది కానీ సరైన నాయకుడు లేక అభివృద్ధిలో వెనుకబడిందని, దాని తర్వాత వచ్చిన నియోజక వర్గాలైన బాన్సువాడ, కామారెడ్డి లు అభివృద్ధి పథంలో ముందున్నాయని వాటి సరసన చేరాలంటే ఖచ్చితంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు మంత్రి పదవి కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. అత్యంత దయనీయ పరిస్థితిలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఉందని అన్నారు. కొన్ని గ్రామాలకు ఇప్పటికీ కనీస బస్సు సౌకర్యం,లేదంటే అతిశయోక్తి కాదేమో... మంచినీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేకపోవడం, కడు శోచనీయమని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బస్సు డిపో ఈ ప్రాంతానికి చాలా అవసరం సీనియర్ నాయకుడు అయినా ఉమ్మడి జిల్లా నిజామాబాద్ లోని బోధన్ నియోజక వర్గం నుండి గెలిచిన సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి జరుగుతున్న ప్రాంతానికే మళ్లీ మంత్రి పదవి ఇచ్చినట్టు అవుతుందని, వెనకబడ్డ ప్రాంత మైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు ఇస్తే వెనకబడ్డ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఇది పెద్దలు గ్రహించాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి అయితే రాష్ట్రం అభివృద్ధి అవుతుందని, దేవుని లాగా వచ్చి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక సేవకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అన్నదానం కార్యక్రమంలో ఆయన ముందున్నారని ఆయన సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని ఆ సేవా కార్య క్రమాలు ఆయనను గెలిపించాయని తెలిపారు. కరోనా కష్టకాలంలో ధైర్యంగా ముందుండి ప్రజలకు ధైర్యం చెప్పి అన్ని రకాల సౌకర్యాలు కల్పించారని కరొన కాలంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ఆ నెంబర్కు కాల్ చేస్తే ఉచిత అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్ అన్ని అందుబాటులోకి వచ్చేవని ఏ పదవి లేకుండా అంత పెద్ద సేవ చేయడం నిజంగా ఎల్లారెడ్డి ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని అలాంటి మంచి మనసున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రిగా నియమిస్తే ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ఇంకెంత అభివృద్ధి చేస్తాడో అని ప్రజలు ఆత్రుత తో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఆయనను మంత్రిగా నియమిస్తే కాంగ్రెస్ పార్టీ కి ప్రజలకు భవిష్యత్తులో మంచి సేవా కార్యక్రమాలు చేస్తాడని తెలిపారు.



జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత



ఉచిత అంబులెన్స్ సేవలు అందించిన ఎమ్మెల్యే మదన్మోహన్



పేద వారికి ఉచిత జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఉపాధి చూపిన ఎమ్మెల్యే

# నిర్లక్ష్యపుటాంచుల్లో పోలీసు బారికేడ్లు..

## రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా శాంతి భద్రతల ట్రాఫిక్ నియంత్రణలో ఉండాల్సిన అస్తవ్యస్తంగా మురికి కాల్వలో దర్శనమిస్తున్న వైనం.




బిచ్కుంద, జూలై 21, సూర్య మేజర్ న్యూస్

బిచ్కుంద మండలంలోని స్థానిక బిచ్కుంద పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రోడ్డు భద్రత మరియు ప్రజల శాంతి భద్రతల విషయంలో వాడాల్సిన పోలీసు బారికేడ్లు గల్లి లోని రోడ్ల పక్కన ఉండే మురికి కాల్వలో పడి దర్శనం ఇవ్వడంతో ప్రజల నుండి పలు వి మర్శలు వ్యక్తం అవుతున్నాయి. సదరు బారికేడ్లను ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగాను లేదంటే అస్తవ్యస్తంగా ఉండే సమస్యాత్మకమైన రోడ్డు రవాణా వ్యవస్థల్లో ఉపయోగించుకోవాల్సి ఉండగా అంతే కాకుండా పోలీసు తనిఖీల్లో భాగంగా వాహనాల తనిఖీలకు ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ సదరు భారికేడ్లు వేలాది లక్షలాది రూపాయలు వెచ్చించి చేయించిన ఇలా అస్తవ్యస్తంగా దర్శనమివ్వడంతో పలువురు ప్రజలు నుండి విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా స్థానిక పోలీసు ఉన్నతాధికారులు సదరు బారికేడ్ల విషయమై చర్యలు తీసుకొని అవి భద్రంగా ఉండే విధంగాను ఉపయోగించే చోటులో ఉంచాలని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సేవ కార్యక్రమాలకు వయస్సుతో సంబంధం లేదు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంత పెద్ద వాళ్లమయ్యాం..!

### ఇంటలిజెన్స్ ఎస్పీ, రంజన్ రతన్





ఎల్లారెడ్డి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్

సేవ కార్యక్రమాలకు వయస్సుతో సంబంధం లేదని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఇంత పెద్ద వాళ్ళమయ్యమని ప్రభుత్వ పాఠశాలలోమాకు చదువు నేర్పిన గురువులను ఎప్పుడు స్మరిస్తూనే ఉంటాం..! అని తెలంగాణ రాష్ట్ర ఇంటలిజెన్స్ ఎస్పీ.రంజన్ రతన్ అన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1982–84ఇంటర్మీడియట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎస్వికె కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంటిలిజెన్స్ ఎస్పీ.రంజన్ రతన్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ముందుగా 1984బ్యాచ్ ఇంటర్ లో చనిపోయిన 17మంది చిత్రపటాల ముందు దీపాలు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. మనం చదువుకున్న పాఠశాలలకు, కళాశాలల్లోని పేద విద్యార్థులకు సహాయం అందించాలన్నారు. తను చదువుకున్న కళాశాలకు చెందిన 1984 బ్యాచ్ కు ముఖ్య అతిథిగా హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న మనం యిప్పుడు మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నాం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో నిష్ణాతులైన బోధకులు ఉండటం వల్లే ఈరోజు తను ఎస్పీ స్థాయిలో వున్నాను అన్నారు. చదువు చెప్పిన గురువును, తల్లి తండ్రులకు ఎప్పుడు గొప్ప స్థానం ఇచ్చి గౌరవించాలన్నారు. నిరుపేద విద్యార్థులకు సహాయం అందించే విధంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ., పూర్వ విద్యార్థులు ఇంటర్ లోని అన్ని గ్రూపుల వారు ఇంత పెద్ద ఎత్తున కలవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకున్న కళాశాల అభివృద్ధికి చేయూత నివ్వాలని అన్నారు. ఇదే బ్యాచ్ కు చెందిన సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ సంజీవ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎల్లారెడ్డికి. ఓ ప్రత్యేకత ఉందన్నారు. 5గురు భారత ప్రధానులు ఎల్లారెడ్డిలో అడుగు పెట్టారన్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. తను కూడా ఇదే కళాశాలలో చదువుకోవడం, ఈరోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ బ్యాచ్ కు ప్రోత్సాహం అందించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ..1984బ్యాచ్ పూర్వ విద్యార్థులు సేవాభావంతో ముందుకు సాగాలన్నారు. వ్యాపారి బాబు, ఇదే ఇంటర్ బ్యాచ్ కు చెందిన మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, సబ్ రిజిస్ట్రార్ రవి, రాజ్ కుమార్, వి. రాజేందర్ నాథ్, మర్మళ్ల వెంకటేశం, విజయ్, రమేష్, లియకుల్లాఖాన్, విష్ణు, వెంకట కృష్ణ, జైరాములు, పద్మ, మంగమ్మ, పద్మ, మాణిక్యమ్మ, హేమలత, సునందతో పాటు ఈ సమ్మేళనానికి హాజరైన 90మంది పూర్వ విద్యార్థులు తమ తమ ప్రసంగాల్లో 42ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహణకు ముందుకు వచ్చిన అదనపు ఎస్పీ సంజీవరావు, సీనియర్ జర్నలిస్ట్ రాజ్ కుమార్, మర్మళ్ల వెంకటేశం, వెంకట కృష్ణలను తోటి స్నేహితులు అభినందించారు.

# ఆగస్టు 5 వరకు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవచ్చు.

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్ జూలై 21



28 తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమా కోసం ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. రైతులు పాస్ పుస్తకం ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం నకళ్ళతో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

# ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## గురు పౌర్ణమి సందర్భంగా హెచ్ఎం కు సన్మానం.

ఎడపల్లి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్



గురు పౌర్ణమి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్వర్యం లో గ్రామం లో వున్న రిటైర్డ్ హెడ్ మాస్టర్ (హెచ్ఎం) అయిన రాజలింగంని క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గండి మనోజ్ కుమార్, కోశాధికారి గంగారెడ్డి, లయన్ పుష్పలత, లయన్ ప్రకాష్, లయన్ మెర్సీ (రాధ), తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణమాఫీ పై ఆపోహాలు వద్దు.

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 21



మాచారెడ్డి మండలంలో పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తెలిపారని మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ నౌసిలాల్ నాయక్ అన్నారు. పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని రుణమాఫీ వర్తించని రైతులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## రైతుబంధు కొరకు దరఖాస్తులు స్వీకరణ.




బీర్కూర్, జూలై 21, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండలంలోని రైతులు జూన్ 28 వరకు కొత్త పట్టాదారు పాసుబుక్కులు పొందిన రైతులు బీమా కోసం స్థానిక ఏ ఈ ఓల దగ్గర దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కమల తెలిపారు దరఖాస్తుదారుడు పట్టా పాస్ బుక్ , ఆధార్ కార్డ్, నామిని జిరాక్సును తీసుకువెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణ్ పాల్గొన్నారు.

## రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి

సదాశివనగర్, జూలై 21, సూర్య మేజర్ న్యూస్

రైతు బీమా పథకం 2024 కు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సదాశివనగర్ మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల వయసు ఉన్న రైతులు భీమా చేసుకోవాలని సూచించారు. గత నెల 28వ తేదీ వరకు ధరణి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని నూతనంగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈనెల 5వ తేదీ లోపు బీమా పథకంలో పేర్ల నమోదు చేసుకోవాలన్నారు. గతంలో భీమా చేసుకున్న రైతులు మార్పులు చేర్పులు ఆధార్ లో కానీ నామిని చనిపోతే మార్పుల కోసం జూలై 30వ తేదీ వరకు చేసుకోవాలన్నారు.

## ఘనంగా గురు పౌర్ణిమ వేడుకలు.

ఎడపల్లి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు బాపునగర్ గ్రామంలో భక్తులు గ్రామస్తులు గురుపౌర్ణిమని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అలాగే ఎడపల్లి శ్రీరామ మఠంలో జయరామ్ మహారాజ్, సాయిబాబా మందిరంలో వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో గురు పౌర్ణిమి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,భజనలు చేసి, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో బోధన్ ఏ సి పి శ్రీనివాస్, అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచందర్, ఎంఈఓ రామారావు, గురుకుల బాలికల ప్రిన్సిపల్ గంగా శంకర్, శ్రీపాద శర్మ,పరశురాం మహారాజ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్య వ్యాపారం చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ యాజమాన్యాలు






కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 21

తమ పిల్లలని ఉన్నతమైన నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర లేపుతున్నాయి ప్రైవేట్ పాఠశాలలు, పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఫీజులు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్కార్పొరేట్ విద్యా సంస్థలకు ఫీజులు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్ అంటూ మరి కొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి వెనక్కి వెళ్ళలేక చేర్పించే సాహసం తలిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. విద్యార్థులను కాలుష్యానికి చేస్తున్నారు.

### ప్రభుత్వాలే మారుతున్నాయి విద్యాసంస్థలు మారడం లేదు.

తెలంగాణలో ప్రభుత్వం మారింది మాకు మంచి రోజులు వచ్చాయి అంటూ కలలు కన్నా విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు ఆశలు లాగానే మిగిలిపోయాయి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు అడ్డగోలు దోపిడీతో మధ్యతరగతి సామాన్య కుటుంబాలు దోపిడికి గురవుతున్నారు. కోరుట్ల మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యాని కొనలేక ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థులు ప్రాణాలు గాలిలో కలుసుకోబోతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా రావచ్చు కానీ అధికారుల పాతవారే కదా సూటిగా నిలదీస్తున్నారు. ఈ విద్య దోపిడి విద్యార్థుల నిండు ప్రాణాలు బలి తీసుకోక ముందే ప్రభుత్వం స్పందించాలని వేడుకుంటున్నారు.

### నియంత్రణ ఏది?

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఫీజులు ఏ క్లాస్ కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి. కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇలా రకరకాల పేర్లతో కార్పొరేట్ పై తలిదండ్రుల ఆశన్నే కాసుల రూపంలో మార్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే మునుగుతారో వేచి చూడాలి.

### నిబంధనలకు నీళ్ళు...

ప్రైవేటు పాఠశాలలు జిల్లాలో ఒకటి, రెండు చోట్ల మినహా నిబంధనల ప్రకారం నడవడం లేదు. పాఠశాలలకు మైదానాలు ఉండవు, రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు. అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు. రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను కాలుష్యానికి శబ్ద చేస్తున్నారు. చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు. ఉన్నా నామమాత్రమే. పాఠశాలలే కాదు హాస్టళ్లో కూడా సరైన వస్తువులు లేకుండా నిర్వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

### పుస్తకాలు యూనిఫామ్ ల పేరుతో దోపిడీ.

ఆయా పాఠశాలల విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా పుస్తకాలను ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లతో విక్రయిస్తున్నారు. కార్పొరే ప్రైవేట్ పాఠశాలలు, అడ్డగోలుగా రూపాయలు వేలాది వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు అసంతృప్తిని తీవ్ర వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలువురు తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు చెప్పడంతో తల్లితండ్రులు అందుకు ఇష్టపడలేదని తెలిసింది. తమ పిల్లలకు చదువులు చెప్పకుండా ఇబ్బందులు పెడతారనే ఉద్దేశంతో ఫిర్యాదులు ఇవ్వడం లేదు. ఈ విషయంపై విద్యాశాఖ అధి కారులను ప్రజాజ్యోతి వివరణ కోరగా.. పుస్తకాల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వేలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. అయినప్పటికీ విచారించి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

# దేవునిపై ఆధారపడితే శారీరక మానసిక రోగాలు దూరం.

## ప్రొఫెసర్ డాక్టర్ శిరీష్.



ఆర్మూర్ ప్రతినిధి
జూలై 21, సూర్య మేజర్ న్యూస్.

నేటి రోజుల్లో ప్రతి మానవుడు ఏదో ఒక రోగాల బారిన పడి అవస్థలు పడుతున్నాడని ప్రొఫెసర్ డాక్టర్ శిరీష్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సీఎస్ఐ సెయింట్ పీటర్స్ చర్చిలో ఆదివారం మెడికల్ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వస్థ పరచు దేవుడు అనే అంశంపై ధ్యానించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రిమ్స్ మెడికల్ కాలేజ్ హెచ్ఓడి ప్రొఫెసర్ డాక్టర్ శిరీష్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రసంగించారు. ప్రతి వ్యక్తి జీవితంలో శారీరక మానసిక జబ్బులు కలిగి ఉన్నాడని అన్నారు. మానసిక క్రుంగుదల నుండి విడుదల చెందాలంటే దేవునిపై ఆధారపడడం తప్పనిసరి అన్నారు. అలనాడు యెహోవా దేవుడు తాను నమ్మిన ఇశ్రాయేలు ప్రజలను కాపాడడం కోసం ఏసుక్రీస్తును నరావతారిగా ఈ లోకానికి పంపించాడని వివరించారు. మానవుల వ్యాధి బాధల రక్షణార్థం సిలువలో రక్తాన్ని చిందించాడని పేర్కొన్నారు. అనంతరం చర్చ్ రెవరెండ్ డాక్టర్ మన్నే శ్రీనివాస్ మాట్లాడుతూ మానవుని మానసిక రోగాల నుండి విడుదల చెందాలంటే దేవుడే కాపాడే వాడని అన్నారు.గత 20 శతాబ్దాల క్రితం ఎలాంటి మందులు లేవని, ప్రస్తుత పరిస్థితుల్లో మానవుడు అనేక రోగాలతో ఇబ్బందులు పడుతున్నాడని చెప్పారు. వ్యాధుల నివారణ కోసం మందులు వాడినప్పటికీ దేవునిపై విశ్వాసం ఉంచితే తప్పనిసరిగా స్వస్థత కలుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా మెడికల్ సిబ్బందిని పూలమాలలు శాలువాలతో సన్మానించారు. కోయర్ టీం బృందం ప్రత్యేక గీతాలను ఆలపించారు. అనంతరం కూడి వచ్చిన వారందరికీ సహవాస భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది ఎస్తేర్ నాగమణి, స్వరూప, అనుపమ, డాక్టర్ సుకుమార్, జులా రంజిత్, మధు పరిమళ వాణి, సువర్ణ కిరీట, విక్టోరియా పాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

## మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు



సదాశివనగర్, జులై 21, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్రంలో అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఉమ్మడి సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరిట రైతులను అయోమయానికి గురిచేస్తుందని, రుణమాఫీ తప్పుల తడకగా ఉందని రైతులందరికీ కాకుండా కొందరికి మాఫీ చేయడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. ఒకవైపు లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేశామని ప్రకటిస్తున్న ప్రభుత్వం వాస్తవ రూపంలో ఎంతోమంది అర్హులైన రైతుల రుణాలు మాఫీ కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు మాఫీ చేస్తున్న ప్రభుత్వానికే సరియైన అవగాహన లేకపోవడం విచారించదగ్గరన్నారు. మరోవైపు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్వయంగా రైతుల రుణాలపై పూర్తి అవగాహన ఉందని త్వరలోనే అందరి పేర్లు వస్తాయని చెప్పడం మరింత అయోమయానికి గురి చేస్తుందన్నారు.ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డులు ప్రభుత్వం ఇవ్వడం లేదని అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయం తెలిసి కూడా రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రుణమాఫీ పై వారి చిత్త శుద్ధి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటే కుటుంబాలలో గొడవలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులతో పూర్తి స్థాయి సమాచారం తెప్పించుకొని రైతులందరికీ రుణ మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు లక్షల వరకు అప్పు తీసుకునే రైతులు 5 ఎకరాల లోపు వారే ఉంటారని సన్న చిన్నకారు రైతులు మాత్రమేనన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రేషన్ కార్డు కాకుండా పట్టా పాస్ బుక్కు కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జాబితాలు తప్పుల తడకగా ఉందని దాన్ని సరి చేయవలసిన అవసరం ఉందని రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయకుండా కొంతమందికి రుణమాఫీ చేసి చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండలంలోని పద్మాజివాడి సింగిల్ విండో పరిధిలో దాదాపు 700 మంది కేవలం 102 మంది రైతులకు మాత్రమేరైతు రుణాలు మాఫీ అయినాయి. అలాగే వడ్లూరు ఎల్లారెడ్డి సింగల్ విండో పరిధిలో 1024 మంది లక్ష లోపు రుణమున్న రైతులకు గాను 286 మందికి మాత్రమే మాఫీ అయినట్లు ప్రకటించారు. దీనిని బట్టి ప్రభుత్వ రుణమాఫీ ఏ మేరకు జరుగుతుందో అర్థమవుతుంది. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి బకాయిల పడిన రైతు రుణాలను మాత్రమే మాఫీ చేసిందని నిజాయితీగా బ్యాంకుకు రుణాలు చెల్లించే రైతులకు రుణమాఫీ చేయలేదని విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ దశరథ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్,బి ఆర్ ఎస్, జిల్లా నాయకుడు లింబాద్రి నాయక్,బి ఆర్ ఎస్ నాయకుడు కాలాలి సాయాగౌడ్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, సీఎం, బోధన్ ఎమ్మెల్యే

## చిత్రపటాలకు పాలభిషేకం....

ఎడపల్లి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలములోని మంగళ్ పాడు గ్రామంలో ఆదివారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో ఎంతో ఆనంద నియమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యవజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రంజిత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బుడ్డ పోశెట్టి, సంతోష్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, చేపూరి శ్రీనివాస్ గౌడ్,సాయికుమార్, విష్ణువర్ధన్ గౌడ్, రాందాస్, గుండ్ల లక్ష్మణ్, బండ మధు, పెంట సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో స్వచ్ఛభారత్.

ఆర్మూర్ ప్రతినిధి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్



ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వేచ్ఛ కాలనీ సమైక్య కాలనీ అనే నినాదంతో ప్రతి ఆదివారం కాలనీలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాలనీలో రోడ్డుపై నిల్వ ఉన్న నీటిని తొలగించారు. భారీ వర్షం కారణంగా మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్త చెదరాన్ని తీసివేసి నీరు ప్రవహించే విధంగా ఏర్పాటు చేశారు. ఎనిమిదవ స్ట్రీట్ పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా సుంకే శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షం నీళ్లు నిలువ ఉంటే ఈగలు దోమలు చేరి రోగాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. కాలనీవాసులందరూ అంటు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొక్కెర భూమన్న ఎల్ టి కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

ఆర్మూర్ ప్రతినిధి, జూలై 21, సూర్య మేజర్ న్యూస్.

ఆర్మూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలోని మండల రైతు నివేదిక కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఆలూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు మంజూరైన చెక్కులు పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై తమ చెక్కులు అందుకోవాలని సూచించారు.

# ఏపీ సీఎంకు లేఖ రాసిన ఆర్మూర్ ఎమ్మెల్యే.

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యే ల సిఫారసు లేఖను పరిగణంలోకి తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కు ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లేఖ రాశారు.